# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

బుధవారం
14.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)




## గ్రామ పంచాయతీలకు

# 277 కోట్లు విడుదల



**హైదరాబాద్, జనవరి 13 :** ప్రజాభవన్‌లో మంగళవారం ఆర్థికశాఖ అధికారులతో భట్టి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన భట్టి రూ.277 కోట్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.

## ప్రతి కుక్కకాటుకు

# భారీ జరిమానా



## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం హెచ్చరిక



### శునక ప్రేమికులనూ బాధ్యుల్ని చేస్తామని వెల్లడి

### అంతగా ప్రేమిస్తే వాటిని మీ ఇంట్లో పెట్టుకోండి

**వీధి కుక్కల** కేసులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. ఏబీసీ నిబంధనలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన పక్షంలో ప్రభుత్వ అధికారులపై భారీ జరిమానాలు విధిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకూ, దాని వల్ల సంభవించే ప్రతి మరణానికి భారీ జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయస్థానం హెచ్చరించింది.కుక్క కుటు ప్రభావం జీవితాంతం ఉంటుందని, ఈ దాడులకు వీధి కుక్కల పోషకులను బాధ్యుల్ని చేయాలని కూడా కోర్టు పేర్కొంది. వీధి కుక్కల కేసుపై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారి యాలతో కూడిన ధర్మాసనం కుక్క కాట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బాధ్యుల్ని చేస్తామని ప్రకటించింది.

14

## మహారాష్ట్రలో

# మేకల బ్యాంక్!


### నగదుకు బదులు రుణంగా మేక అందజేత




14

# నో ఎంట్రీ

### కాంగ్రెస్‌లోకి కవిత ఎంట్రీపై టీపీసీసీ చీఫ్ క్లారిటీ





బీఆర్ఎస్ పార్టీకి గతం తప్పు.. భవిష్యత్తు లేదు

కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు

ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తాం

సర్వేల ఆధారంగా టికెట్లు గెలిచే అభ్యర్థులకే అవకాశం

బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదు

మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవు

రాముడికి,బీజేపీకి సంబంధమేంటి

14

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు.

## వార్తవేసిన చానల్‌ను వదిలి

# సిట్‌డ్రామా



### వైఫల్యాల నుంచి దృష్టి మరల్చే పన్నాగం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, జనవరి 13 :** పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరచూ అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అందులో భాగంగానే సిట్ పేరుతో మరో కొత్త డ్రామాకు తెరతీసిందని పేర్కొన్నారు. అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే టీవీ చానల్ ఒక మంత్రిపై వేసిన వార్తా కథనాన్ని కేవలం ఉటంకించినందుకు అనేక ఇతర చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం ఏకంగా సిట్ ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉన్నదని మండిపడ్డారు. వార్త వేసిన అసలు చానల్ మీద చర్యలు తీసుకోకుండా సిట్ పేరుతో ఈ కొత్త నాటకాలు ఎందుకని, అసలు ఈ సిట్ ఎవరిని కాపాడటానికి? లేదా ఎవరిని వేటాడటానికి? అని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఓవరాక్షన్‌ను ప్రజలు గమనిస్తున్నారని, మీడియా సంస్థలపై ఈ వేధింపులను ఆపకుంటే గుణపాఠం చెప్పడం ఖాయమని మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# కష్టాల్లో ఉన్న పేదవారికి సహాయం చేయండి

### లయన్ నీలి ప్రకాష్ పిలుపు



వాస్తవం : చర్ల

కష్టాలలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా మీకోసం మేమున్నాం సహాయ కమిటీ పని చేస్తుందని కమిటీ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ అన్నారు. చర్ల మండలం పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన సోయం హేమంత్‌కు నెల రోజుల క్రితం జరిగిన ఓ మోటారు సైకిల్ యాక్సిడెంట్లో కడుపులోని పేగులు నుజ్జయ్యాయి. తల్లిదండ్రులు సోయం విజయలక్ష్మి, గణపతి రోజువారీ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వీరు సర్జరీలు చేయించుకోవడానికి నానా ఇబ్బందులు పడడం, ప్రతీరోజూ వాడాల్సిన మందులు కొనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేద్దామనే ఉద్దేశంతో,మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన పదివేల రూపాయలను మంగళవారం చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో చింతలపాటి అశోక్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ , కష్టాల్లో ఉన్న పేదవారికి సహాయ పడడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని, ఈ విధమైన మానవత్వంతో కూడిన విలువలతో - భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దొడ్డ ప్రభుదాస్, ఇర్ప తిరుపతిరావు, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# ఎర్రగుంటపల్లి యూత్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై సామాజిక సేవ



వాస్తవం : కాటారం

ఎర్రగుంటపల్లి యూత్ అధ్యక్షుడు ఇప్పలపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి--కాళేశ్వరం--మంథని వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. మేడారం జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఎర్రగుంటపల్లి యూత్ సభ్యులు స్పీడ్ బ్రేకర్లకు తెల్ల రంగు పూత వేసి, దూరం నుంచే స్పీడ్ బ్రేకర్ ఉందని వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేశారు. ఈ చర్యతో రహదారి భద్రత మెరుగుపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్, వార్డ్ మెంబర్లు మానెం రాజబాబు, కొండపర్తి జ్యోతి రవి, మైనార్టీ సెల్ మండల యూత్ అధ్యక్షుడు ఎండి మూబిన్, మాచర్ల రాజనారాయణ, శ్రీరాముల రజనీకాంత్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల అధ్యక్షులుగా పాయల మోహనరావు

### బహుజన ఉద్యమ అభివృద్ధికి తోడ్పడుతుంది పడిగల వెంకట్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు



వాస్తవం : చర్ల

తెలంగాణలో బహుజన రాజ్యం రాబోతుందని బహుజన రాజ్యం అంటే నిరుద్యోగుల రాజ్యం, విద్యార్థుల రాజ్యమని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అధికారం కోసమే పనిచేస్తుందని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పడిగెల వెంకట్ అన్నారు. చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు పడిగల వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పడగల వెంకట్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం తీసుకురావాలని చిత్తశుద్ధిగా పార్టీ పెట్టినప్పటి నుంచి పని చేస్తున్నది బిఎస్పీ పార్టీ అని అన్నారు సమాజంలో ఎవరు ఎంతో వారికంత వాటా ఇవ్వాలని గొప్ప నినాదంతో ముందుకెళ్తున్న పార్టీ బిఎస్పి అని అన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలు బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని బిఎస్పీ అభివృద్ధి కోసం తోడ్పడాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా చర్ల మండల పార్టీ అధ్యక్షులుగా పాయల మోహన్ రావు ని నియమించడం జరిగిందని పాయల మోహన్ రావు నియామకం ఈ ప్రాంతంలో బహుజనుల ఐక్యత కోసం సర్వసమానత్వం కోసం బహుజన రాజ్యాధికార సాధన కోసం ఎంతో దోహదపడుతుందని అన్నారు బహుజన సమాజ్ పార్టీలోకి పాయల మోహన్ రావు రావడం బహుజన చైతన్యానికి నిదర్శమని ఆయన రాక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని కలిగించిందని ఇది ఎంతో శుభ పరిణామం అని అన్నారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మరియు చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్ , బి ఎస్ పి పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్ , బి ఎస్ పి పార్టీ మండల ఉపాధ్యక్షులు షేక్ జహీరుద్దీన్ భాష, బీఎస్పీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాలో మొబైల్ దక్కించుకున్న పవన్ కుమార్




వాస్తవం : మాడుగులపల్లి

అరుణ పెట్రోల్ హబ్ లక్కీ డ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సందర్భంగా మొదటి బహుమతిని మిర్యాలగూడకు సంబంధించిన బి.పవన్ కుమార్ లక్కీ డ్రాలో గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్ పి పెట్రోల్ బంక్ డీలర్ జయేంద్ర, స్టాఫ్ ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్,విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఉపసర్పంచ్ కంబాల వీరయ్య



వాస్తవం : అడ్డగూడూరు

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవికాల్వ గ్రామ ఉప సర్పంచ్ కంబాల వీరయ్య రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని, గాలికుంటు నివారణ టీకాల శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డా.అనిల్ కుమార్, ఆత్మకూరు పశువైద్యాధికారి డా. సంతోష్, రవీందర్ రావు, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ వీరయ్య, మండల పశువైద్యాధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతులు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం గురించి పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాడి గేదెలకు, పశువులకు,గొర్రెలకు,మేకలకు వచ్చే సీసనల్ వ్యాధులను అరికట్టేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య శిబిరంలో 125 గేదెలకు,72 ఆవులకు,88 గొర్రెలకు, 32 మేకలకు టీకాలు వేశారు. పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, వార్డు మెంబర్లు పల్రేపాటి ముత్తి లింగం, చిగుళ్ల గంగరాజు, ఆకుల రేణుక, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రావు, బొమ్మగాని లక్ష్మయ్య, పొన్నాల పుల్లయ్య, సూపర్వైజర్ పగిళ్ల శ్రీను, గోపాలమిత్ర కొమరయ్య, మల్లేష్, సతీష్, ఈశ్వరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మరో మూడేళ్ల వరకు కెసిఆర్ కనిపించడం కష్టమే

**జీతభత్యాల కోసమే ఎమ్మెల్యే పదవి పట్టుకొని వేలాడుతున్న కేసీఆర్**

**కెసిఆర్‌కు ఓటు వేస్తే... సిద్దిపేట మాత్రమే అభివృద్ధి**

**అవసరమైన నిధులు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ తోనే సాధ్యం**

**రూ 18 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**





వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్న గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ జీతభత్యాల కోసమే ఎమ్మెల్యే పదవిని పట్టుకొని వేలాడుతున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో రూ 18 కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, క్యాసారంలో ఇందిరమ్మ ఇంటిని లాంఛనంగా ప్రారంభించి ఆయన మాట్లాడారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. అందుకు భిన్నంగా కెసిఆర్ కు ఓటు వేస్తే సిద్దిపేటలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని పేర్కొంటూ గజ్వేల్ పై సిద్దిపేట పెత్తనం ఏమిటని నిలదీశారు. ఇక్కడి సమస్యలను పదేళ్లుగా కెసిఆర్ పట్టించుకోలేదని ఈ క్రమంలోనే గజ్వేల్ కు మంజూరైన అభివృద్ధి పనులు, నిధులు సిద్దిపేట ప్రాంతానికి తరలించినట్లు విమర్శించారు. ఈ ప్రాంత నేతలపై నమ్మకం లేకనే ప్రాంతేతరుల పెత్తనం సాగుతుండగా, కొందరు బిఆర్ఎస్ నేతలు వారికి దాసోహమైనట్లు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగినన్ని నిధులు కేటాయిస్తుండగా, ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ తో సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి వేల కోట్లు మంజూరి చేసినట్లు చెప్తున్న కెసిఆర్ తొత్తులకు నిర్వాసితుల సమస్యలు, గజ్వేల్ ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదని గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలో రోడ్లు అద్వాన్నంగా మారగా, అడిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరీ చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేస్తుండగా, మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం అవుతుండగా, పేదల జీవితాల్లో భద్రత స్థిరత్వాన్ని తేస్తాయని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పేదల అభ్యున్నతికి తోడ్పడాలని, ఇందుకోసం తన పూర్తి సహకారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అంక్షా రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, సయ్యద్ మతిన్, రవీందర్ రెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, నరేష్, లక్ష్మా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అజ్గర్, డప్పు గణేష్, కప్ప భాస్కర్, కప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## మందమర్రి సమ్మక్క జాతరలో వేలంపాట షురూ

**దుకాణదారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సింగరేణి పిలుప**



వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల, పట్టణ ,మున్సిపాలిటీ ఏరియా సింగరేణి యాజమాన్యం వారి ఆధ్వర్యంలో.. ఆర్కే-1 ఏ పాలవాగు వద్ద ,ఈ నెల 28.01.2026 వ తేది నుండి 31.01.2026 వ తేది వరకు నిర్వహించబడే సమ్మక్క - సారలమ్మ జాతరలో.. కొబ్బరికాయలు, వెహికిల్ పార్కింగ్, బెల్లం తూకాలు, చికెన్ సెంటర్ ,కళ్యాణ కట్ట (తలనీలాలు) ఇతర దుకాణాలు పెట్టుకోదలచిన ఉత్సాహవంతులైన వ్యాపారస్తులు, ప్రజలు తేది.17-01-2026 గురువారం రోజున ఉదయం 10 గంటల నుండి మందమర్రి వేంకటేశ్వర ఆలయ ఆవరణలో నిర్వహించే వేలంపాటలో పాల్గొని దుకాణాలను దక్కించుకోగలరు. దుకాణాలను పెట్టుకోదలచిన వారు ధరవత్ రూపాయలు 1,000/- చెల్లించి వేలం పాటలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఇట్టి ధరవత్ ( డిపాజిట్ ) పైకం తిరిగి చెల్లించబడదని మందమర్రి సింగరేణి ఏరియా యాజమాన్యం వారు ఒక ప్రకటన లో తెలియ చేసారు.

---

## మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కొండూరి రాజేష్



వాస్తవం : కొడిమ్యాల

మల్యాల- మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుగా కొడిమ్యాల పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువనాయకులు కొండూరి రాజేష్ నియమించబడ్డారు, కాంగ్రెస్ పార్టీకి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న రాజేష్‌కు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఇట్టి అవకాశం కల్పించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కొండూరి రాజేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైస్ చైర్మన్ అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సత్యం కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

---

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో మంత్రి వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్

**3,4,19,17 వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి**



వాస్తవం : రామకృష్ణాపూర్

స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడం కోసం మార్నింగ్ వాక్ చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామిని రామకృష్ణ మున్సిపాలిటీకి చెందిన 3,4,19,17 వార్డుల లోని ప్రజలు తమ సమస్యల గురించి తెలిపారు.రోడ్లు, డ్రైనేజీ కాలువలు,విద్యుత్ పోల్స్,ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా,ఆర్ కే ఫోర్ ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ తో ఇల్లు దెబ్బ తింటున్నాయని దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతున్నామని ఓపెన్ కాస్ట్ ప్రభావిత ప్రాంతంగా గుర్తించి పునరావాసం సౌకర్యాలు కల్పించాలని, నిలిపివేసిన 76 జీవో అమలు చేసి ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ,కాలనీలో బెల్ట్ షాపులతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు తెలిపారు.సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి రోడ్లు డ్రైనేజీ, విద్యుత్ పోల్స్ ని, మెరుగుపరచాలని స్థానిక మునిసిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఓసి ప్రభావిత ప్రాంతంగా గుర్తించి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని నాలుగో వార్డు ప్రజలకు హామీ ఇచ్చాడు.రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి సింగరేణి భూముల్లో ఉన్న ఇళ్ల స్థలాల కి పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తానని, వెంటనే బెల్టు షాపులని అరికట్టాలని పోలీసులకి ఆదేశాలు జారీ చేశారు.3, 18 వ వార్డులో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ,ఎం ఆర్ ఓ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, విద్యుత్ శాఖ ఏఈ , మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీపై... రైతుల్లో గందరగోళం సృష్టించొద్దు

**రైతుల ఖాతాలలో సన్నధాన్యం బోనస్ డబ్బులు**
**ప్రభుత్వ పథకాల వర్తింపు కోసమే ఫార్మర్ రిజిస్ట్రీ**
**అన్నదాతకు అందుబాటులో సరిపడా ఎరువులు**
**గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**
ఫార్మర్ రిజిస్ట్రీపై రైతుల్లో గందరగోళం సృష్టించొద్దని, ప్రభుత్వ పథకాల వర్తింపు కోసమే ఈ యాప్ అందుబాటులోకి తెచ్చినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిడిచెడ్ లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ తో కలిసి ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. రబీ సాగుకు సరిపడా ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచగా, ఇందుకోసం ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసినట్లు స్పష్టం చేశారు. తద్వారా ఎరువులు దుర్వినియోగం కాకుండా చూడడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, వివిధ రాయితీలు, రుణ మాఫీ తదితర వర్తింప చేయడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని, ఇందుకోసం వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి ఫలితంగా ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి సేకరించిన సన్నధాన్యానికి క్వింటాకు రూ 500 చొప్పున బోనస్ ఖాతాలలో జమ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు సుఖేందర్ రెడ్డి, మొనగారి రాజు, రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పిడిచేడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**వాస్తవం : చిగురుమామిడి**
మంగళవారం గాగిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది.సర్పంచ్ సన్నిల్ల కవిత ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైద్య సేవలను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు.గ్రామాలలో ఉండే రైతులు వ్యవసాయ కూలీలు తినే తిండిలో పోషకాహారం లోపంతో వివిధ రోగాల భారిన పడుతున్నారు.అందుకే వాటిని గుర్తించి వైద్య శిబిరాల ద్వారా ముందస్తుగా వైద్య సేవలను అందించడానికి చర్యలు తీసుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 110 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశామని వైద్యాధికారిని నిహారిక తెలిపారు.మహిళలు 58,పురుషులు 52 మందికి ఓపి చూసి 20 మందికి బిపి షుగర్ థైరాయిడ్ కు సంబందించిన వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు.గర్భిణీలు,బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు,సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు వెంకటేష్,మంద శ్రీనివాస్ మానస,రమ,పంచాయతీ కార్యదర్శి సంపత్,హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ,ల్యాబ్ టెక్నీషియన్ సుజాత,హెల్త్ అసిస్టెంట్ రమేష్,ఏఎన్ఎం జ్యోతి,ఆశా కార్యకర్తలు ప్రవతి,శ్వేత,శోభ గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు ఎఎన్సి చెకప్ లపై దృష్టి సారించాలి

**అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి**
**కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వీర్నపల్లి పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**
గర్భిణీలకు ఎఎన్ సి చెకప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లాలోని వీర్నపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపి, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎఎన్ సి నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, ల్యాబ్, ఫార్మసీ, తదితర వాటిని పరిశీలించారు.వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది క్షేత స్థాయిలో గర్భిణీ స్త్రీల ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ప్రజాబాట కార్యక్రమం



**వాస్తవం : కాటారం**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం, వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ప్రజా ప్రభుత్వం తరపున నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపే పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ కాటారం, పంచాయతీ కార్యదర్శి జోష్న, సర్పంచ్ కన్నీరుఅరుణ స్వామి,విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్





**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో మంగళవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులతో పాటు బహుమతులను అందజేశారు.మొదటి బహుమతి తాడూరి రోజా రాణికి రూ.1500 నగదు మరియు బహుమతి,రెండవ బహుమతి పంతంగి కావ్యకు రూ.1000 నగదు మరియు బహుమతి,మూడవ బహుమతి దుంపేనా నిమిషాకు రూ.500 నగదు మరియు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ పాల్గొని మహిళలను అభినందించారు.కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, నారాయణపూర్ గ్రామ సర్పంచ్ దొమ్మటి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ఎండి. జాఫర్, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే మన లక్ష్యం

## ప్రారంభించిన వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ వట్టెంలలో రోడ్డు భద్రత పై విలేజ్ లెవెల్ సమావేశంలో ఎస్ ఐ వెంకట్రాజం



వాస్తవం : వేములవాడ

అర్రైవే అలైవ్ అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.రోడ్డు భద్రత పై వేములవాడ మండలం వట్టెంల గ్రామంలో రరూరల్ ఎస్ఐ వెంకట్రాజం ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ....రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుందిని,అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించక పోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని,వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని, వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, అర్రైవే అలైవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది ఒక జీవన విధానం. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చని, కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో వట్టెంల గ్రామ సర్పంచ్ రంగు వెంకటేశం గౌడ్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవం



వాస్తవం : ఫెర్టిలైజర్ సిటీ

ఫర్టిలైజర్ సిటీ శ్రీ విశ్వవసు నామ సంవత్సరం, పుష్య మాసం, దశమ మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఆర్ ఎఫ్ సి ఎల్ లో శ్రీ గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాందూరి పవనాచార్యులు మరియు 8 మంది అర్చకుల మంత్రోచ్ఛనులతో కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగినది. అనంతరం భక్తి పాటలతో, నృత్య ప్రదర్శన నిర్వహణ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. కళ్యాణ అనంతరం కమిటీ నిర్వాహకులచే మహా అన్నప్రసాదం (అన్నదానం) నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో,కొమురవెల్లి లింగమూర్తి అర్జున్ రావు నరసింహారావు, రాజారాం, గోవర్ధన్ రెడ్డి, రమణ,బయ్యపు ప్రభంజన్ రెడ్డి ,బూర్ల శ్రీనివాస్,వంశీ ,ఉప్పరి రమణయ్య ,ప్రణీత్.జె పి పాల్గొన్నారు.

# వార్డ్ అభివృద్ధికి చేయూతనిచ్చిన మంత్రి అభినందనీయుడు

## మాజీ కౌన్సిలర్ నాని



వాస్తవం : ఆందోల్

అడగగానే మా వార్డు అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ నిజంగా అభినందనీయుకుడని ఆందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వాడు మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాని అన్నారు. 12వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆయన టెంకాయ కొట్టి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ వార్డు అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రికి రుణపడి ఉంటాను అని తెలిపారు. పట్టణంలోని రాజేశ్వర మందిరం నుండి ట్రాక్టర్ వరకు సుమారు 40 లక్షలతో రూపొందించి సిసి రోడ్డు పనులు మంజూరు చేయించిన ఆయనకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలువల శ్రీనివాస్, నాగులపల్లి దశరథ్, వెంకటేశం, కార్తీక్, కుమార్, లక్ష్మణ్, మల్లయ్య, శివ స్వాములు ప్రశాంత్, రాకేష్, రాజు, వాడు ప్రజలు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



వాస్తవం : మనోహరాబాద్

వ్యవసాయ భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నరేందర్ గౌడ్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని 17 గ్రామాల పరిధిలో రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తించవని పేర్కొన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే రైతులు మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతు వేదిక వద్దకు వచ్చి వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు..

# పునరుద్ధరణ వివాదం...



వాస్తవం : వరంగల్ ప్రతినిధి

లోతుగా వెళ్ల దలచుకోలేదు. నాకు తెలిసి.. ఆదివాసీ గిరిజన సంప్రదాయం గురించి కొన్ని క్లుప్తంగా...! అశేష భక్తజన ఆదరణ పొందిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర పునరుద్ధరణ పనులపై వివాదం చోటుచేసుకుంటోంది. అనేక విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న మేడారం పై నీలినీడలు అలుముకుంటున్నాయి. ఎవరు ఏమనుకుంటున్నా ఏం అనుకోకపోయినా ఈ వివాదం చిలికి చిలికి గాలివాన కావడం ఖాయమనే పరిస్థితులు తలెత్తుతున్నాయి. కొందరు బహిరంగంగా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తుంటే మరి కొందరు గుసగుసలాడుతున్నట్లు తెలుస్తోంది. అన్నీ తెలిసినా 'ఇదంతా మాకెందుకులే..' ఏదో అన్నట్లు 'వివద మంటే...' అన్న చందంగా మేడారం పునరుద్ధరణ పనుల పరిస్థితి నెలకొన్నట్లు తెలిసింది. కోట్ల మంది భక్తుల ఆదరణ పొందిన జాతర పరిసరాలను ఎప్పటిలాగే ఉంచితే జాతర వైభవం అలాగే ఉండేది. పునరుద్ధరణ పనుల పేరుతో మేడారం విశిష్టతను చెరిపేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పునరుద్ధరణ పనుల పేరిట వందల కోట్ల ప్రజా ధనం ఖర్చు చేస్తున్నారు. పునద్ధరణ అదరహో' అని కొందరు మనసులో ఉన్నది చెప్పలేక పైకి అనేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా అయితే బాగుండేదేమో....భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చారిత్రక ప్రాశస్త్యం కలిగిన అమ్మవార్ల గద్దెలు ఎప్పటిలానే ఉండాలి. నేరుగా భక్తులు గద్దెల వద్దకు చేరుకోకుండాపది పదిహేను మీటర్ల దూరంలో చుట్టూ కంచె నిర్మించాలి. గద్దెలకు సమీపంలో ఎటువంటి వ్యాపార సంస్థలు ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. జంపన్న వాగు నుంచి నేరుగా అమ్మవార్లను దర్శించుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. జంపన్న వాగు నిత్యం పారుతూ ఉండాలి. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు నిత్యం వాగు పారుతూ ఉండాలి. అంతేకాకుండా పిల్లలు, వయోవృద్ధులు, మహిళల సంక్షేమం కోసం వాగు పరిసరాల్లో నల్లాలు బిగించాలి. అదే విధంగా భక్తుల ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా గజ ఈతగాళ్లను విధిగా నియమించాలి. స్నాన ఘట్టాలు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. మేడారం ఆధ్యాత్మిక వాతావరణం దెబ్బతినకుండా మేడారం పరిసరాల్లో మరుగుదొడ్లు విరివిగా నిర్మించాలి. మరుగుదొడ్లు వినియోగించుకునే వారి నుంచి తాత్కాలిక ఫీజు కింద 2 రూపాయలు తీసుకుంటే సరిపోతుంది. ఇందు కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి.సీసీ కెమెరాల నిఘా...కోట్ల భక్తజనంతో కిటకిటలాడే మేడారం జాతరలో సీసీ కెమెరాల నిఘా ఖచ్చితంగా పనిచేసేలా పోలీసు యంత్రాంగం కృషి చేయాలి. దొంగలు, జేబు దొంగలతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం భక్తులకు ఎంతైనా ఉంది. జాతర నిర్వహణ ఒక ఎత్తైతే.. సీసీ కెమెరాల నిఘా, శాంతి భద్రతల పరిరక్షణ ఒక ఎత్తని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నిర్వహణ కోసం ఎంత ఖర్చు చేసినా ఎవరికీ ఎటువంటి అభ్యంతరం ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, రవాణా, టీజీఎండీసీ తదితర శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గతంలో మాన్యువల్ కూపన్ల ద్వారా ఉచితంగా ఇసుక అందించామని, ఇకపై ఆ విధానాన్ని పూర్తిగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై జిల్లాలో ఇసుక అవసరమైన లబ్ధిదారులు తప్పనిసరిగా "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించా



రు. ఈ విధానం ద్వారా ఇసుక పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. త్వరలోనే తహసీల్దార్లు, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై విశ్లేషణ చేస్తామని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు ఇరిగేషన్, టీజీఎండీసీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్‌లోడింగ్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలించినా, అక్రమ డంపులు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తెలిపారు. పోలీసులతో కలిసి నిరంతరం తనిఖీలు చేపడతామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఇసుక రీచ్‌లు, వాగుల నుంచి ఇసుక తరలించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని, అక్రమ ఇసుక రవాణా చేస్తే వాహనంతో పాటు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా అధికారి సంధాని, ఆర్డీఓ హరి కృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలి

### పనుల్లో వేగం పెంచాలి

### నెలాఖరులోగా ఇండ్లు పూర్తి చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వీర్నపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో సమావేశం నిర్వహించాలని, పనుల్లో వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని వీర్నపల్లి మండల కేంద్రంలో లెంకల దివ్య, మహమ్మద్ నూర్జహ, మహమ్మద్ రేష్మా, ఎర్రగడ్డ తండాలో మాలోత్ విజయ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందా? అనే



విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. స్లాబ్ దశలో ఉన్న ఇండ్లు అన్ని ఈ నెల ఆఖరులోగా పూర్తి చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇంటి నిర్మాణంలో అవసరమైన సామాగ్రి అందించాలని హౌసింగ్, మండల పరిషత్ అధికారులకు సూచించారు. మొత్తం 226 ఇండ్లు మంజూరు చేయగా, 170 ఇండ్లకు ముగ్గు పోశారు. 132 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్ లో, 70 ఇండ్లు గోడల లెవెల్ లో, 49 ఇండ్లు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక ప్రణాళిక ప్రకారం బేస్ మెంట్ లెవెల్ లో ఉన్న ఇండ్లు, గోడల లెవెల్ కు, గోడల లెవెల్ లో ఉన్న ఇండ్లు స్లాబ్ లెవెల్ కు.. స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లు పూర్తి చేసేలా పనులు చేయించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పూర్తి అయిన ఇండ్ల వివరాలను ఆన్లైన్ చేయించాలని, ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్, మండల పరిషత్ అధికారులు నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ చేయాలి...గ్రామంలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి సెగ్రిగేషన్ చేయాలని ఎర్రగడ్డ తండా సర్పంచ్ నీలాభాయ్ కి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తడి, పొడి చెత్త వేరు చేసి, పొడి చెత్తను విక్రయించాలని పేర్కొన్నారు. చెత్తను తగల బెట్టకుండా చూడాలని సూచించారు. ఈపరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, డీఈ ముజఫర్, తహసీల్దార్ ముక్తార్ పాషా, ఎంపీడీఓ శ్రీ లేఖ, హౌసింగ్ ఏఈలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లిమక్త గ్రామంలో నూతన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో రైతులకు లో ఓల్టేజ్ సమస్య తీర్చేందుకు నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ని మంగళవారం రాజన్నసిరిసిల్ల సెస్ ఉపాధ్యక్షులు దేవరకొండ తిరుపతి ప్రారంభించి రైతులకు విద్యుత్ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారు. ఇందుకు రైతులు స్పందిస్తూ వైస్ చైర్మన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిన్నా అనూష అనిల్, సెస్ ఏఇ దివ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, కోనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్రెడ్డి, సెస్ ప్రతినిధి సత్తయ్య, లైన్ ఇన్స్ స్పెక్టర్ వైకుంఠం, లైన్ మెన్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ 200 యూనిట్లు వాడుతున్న వినియోగదారులకు గృహజ్యోతి సర్టిఫికెట్లను అందజేసిన ఏఈ మాధురి

వాస్తవం : శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని హైదర్ నగర్ 123 డివిజన్ లో ఉన్న స్థానికులైన నందమూరి నగర్, హైదర్ నగర్ రామ్ నరేష్ నగర్ ప్రాంతాలలోని పలు ఇండ్ల యజమానులకు ఏఈ మాధురి, ఎల్ ఎస్ ఆర్ శర్మ తో పాటు లైన్ ఇన్స్పెక్టర్ మహంకాళి లు కలిసి గృహజ్యోతి సర్టిఫికెట్లను ఆయా వినియోగదారుల వద్ద మంగళవారం వారు సంక్రాంతికి ప్రత్యేక ఆహ్వానితులు గా గ్రామం తో పాటు కాలనీలలోని స్థానికులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి 200 యూనిట్లకి మించకుండా విద్యుత్ వాడిన వినియోగదారు లకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గృహ జ్యోతి సర్టిఫికెట్లను అందజే సినట్లు ఏఈ బి మాధవి మీడియా వారితో తెలియజే శారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కొనసాగుతూ వస్తుంది అని వారు పేర్కొన్నారు. ఈ ప్రభు త్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నట్టు ప్రతి ఒక్కరికి తెలిసేం దుకు ముఖ్యంగా ఉచిత బస్సు సౌకర్య ము, 200 యూనిట్ల వరకు ప్రతి ఒక్క నిరుపేదో డికి మధ్యతరగతి కుటుంబా లకు గృహజ్యోతి



పథకం ఎంతో ఉప యోగ ఉంటుందని బి.మాధురి అక్కడికి వచ్చిన వినియో గదా రులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఇళ్లలోకి వెళ్లిన సిబ్బంది వినియోగదా రులతో మాట్లాడి వారి మీటర్కు ఉన్న మెయిన్ నెంబర్ తెలియజేస్తూ వాటితో నే విని యోగదారులకు గృహజ్యోతి పథకము ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయితే నియోజక వర్గంలో అర్హులైన వారికి 200 ల యూనిట్లు మించని వినియోగదారులు ఎంతమంది తేలుతారో ఇచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా తెలిసి వస్తుందని వారు పేర్కొన్నా రు. ప్రతివారు తమ మీటర్ నంబర్ తీసు కొచ్చి గృహ జ్యోతి పథకము పేపర్ను తీసుకెళ్లాల్సి ఒదిగా విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న అంతర్గాం తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి తూము రవీందర్ పటేల్, తిరుపతి



వాస్తవం : రామగుండం రూరల్

అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా నిర్వహించేటువంటి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తెలుగు సాంప్రదాయపరంగా సంక్రాంతి పండుగకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొనడం జరిగిందని ఈ పోటీలలో పాల్గొన్నటువంటి మహిళలకు బహుమతులు అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీఓ బైరి వేణుమాధవ్, ఏపీఎం సదానందం చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్,ఉప సర్పంచ్ ఉషా,వార్డు మెంబెర్స్, అంతర్గాం తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, మండల ప్రజాపరిషత్ అధికారి తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, పంచాయితీ కార్యదర్శి అంకం రవి,ఎపిఎం సదానందం,సీ సీ సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం,పెండ్యాల మహేష్,మహిళలు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు ప్రాణం పోసిన “మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు

## మహిళల్లో దాగిన కళకు ‘ఆల్ఫోర్స్ ప్రోత్సాహం
## కనువిందు చేసిన రంగవల్లిలు
## ట్రస్ట్ సేవలుస్ఫూర్తిదాయకం
## విజేతలకు పట్టుచీరల బహుమానం
## ముగ్గుల పోటీల్లో మెరిసిన అతివల ఆనందం





వాస్తవం: వేములవాడ

వేములవాడ పట్టణంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో మంగళవారం “మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ “, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో రంగవల్లి లుకనువిందు చేశాయి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వినరేందర్ రెడ్డి వివిఎన్ఆర్ ఫౌండేషన్ అందించిన ఆర్థిక సహకారంతో జరిగిన ఈ పోటీల్లో సుమారు 40 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభతో రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్ది భారతీయ సంస్కృతిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.?ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముగ్గులు సంక్రాంతి పండుగకు ప్రతీకలని, ముగ్గుల ద్వారా గృహాలకు లక్ష్మీకళతో పాటు భోగభాగ్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అలుపెరగకుండా చేస్తున్న అన్నదాన సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.అనంతరం ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ముగ్గుల ద్వారా దేశానికి స్ఫూర్తినిచ్చే నినాదాలను ప్రదర్శించడం గొప్ప విషయమన్నారు.ట్రస్ట్ చేసే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన గుగ్గిళ్ల స్వప్న, ద్వితీయ విజేత చిరంజి సునీత, తృతీయ విజేత చీకటమల్ల రజితలకు పట్టుచీరలను బహూకరించారు. నాలుగో బహుమతి పిల్లి లావణ్య, ఐదో బహుమతి మంచాల మాధవికి వెయ్యి రూపాయల విలువైన చీరలను అందజేశారు.ఈపోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ద్వారక శ్రీదేవి, వజ్జల పద్మజ, పొలాస స్వప్నలకు కూడా జ్ఞాపికలను అందజేశారు. ?ఈ వేడుకలో రాజన్న ఆలయ ఈఓ ఎల్ రమాదేవి, ఆర్యవైశ్య నాయకులు కట్కూరి శ్రీనివాస్, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్, ట్రస్ట్ సభ్యులు పాత సంతోష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్, ప్రతాప నటరాజు, కొప్పుల హనుమాండ్లు, తోట రాజు, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ కన్వీనర్ మాధవ్ రాజు, చిన్నారి పాత సహస్ర, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు



కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : జయశంకర్ భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగలను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు జీవితాలను ప్రారంభించాలని కోరారు. పంట చేతికి వచ్చిన ఆనందంలో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆకాంక్షించారు. పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా జరుపుకుంటూనే భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ సభ్యులు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరము వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చెన్నూర్ పట్టణ సీఐ పోలినేని దేవేందర్ రావు



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

తేదీ 16-01-2026 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు, స్థలం: ఎస్ ఎస్ ఆర్. ఏసి ఫంక్షన్ హాల్, జగన్నాథ టెంపుల్ రోడ్డు దగ్గర చెన్నూర్.నిర్వహించబోయే రక్తదాన శిబిరాన్ని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిన్నూరు పట్టణ సిఐ తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ లయన్ జాడి తిరుపతి , కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్ కోశాధికారి లయన్ నిమ్మల సాగర్ , బ్లడ్ డొనేషన్ క్యాంప్ చైర్పర్సన్ లయన్ కప్స్ ప్రతాప్, సింగ్ బ్లడ్ డొనేషన్ క్యాంపు కో చైర్పర్సన్ లయన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, లయన్ జక్కుల సత్యనారాయణ ,లయన్ బుద్దారపు ప్రకాష్ బాబు, కొమ్మెర నవీన్,రావుల మధుకర్ పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

**బ్లాక్ స్పాట్స్ గుర్తించి.. నియంత్రణ చర్యల ప్రణాళిక సిద్ధం చేయాలి**
**ప్రతి నెలలో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహిస్తాం**
**నో హెల్మెట్.. నో పెట్రోల్ పక్కాగా అమలు చేయాలి**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రోడ్డు భద్రత చర్యలను పకడ్బందీగా చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, పిఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారుల తో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన క్షేత్రస్థాయి పరిశీలనపై ఆరా తీశారు.సిద్దిపేట నేషనల్ హైవే, వేములవాడ- కోరుట్ల మార్గం, కరీంనగర్- కామారెడ్డి మార్గం, సిరిసిల్ల -- కరీంనగర్ మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్, రోడ్ల మరమ్మతు, కనెక్టింగ్ రోడ్ల కోసం పక్కా ప్రణాళిక తయారు చేసి, వచ్చే సమావేశంలో దానికి సంబంధించిన, అభివృద్ధి పనుల వివరాలను తెలుపాలని ఆదేశించారు. అలాగే పై రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని సూచించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలి.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి బంకు యజమాని సామాజిక బాధ్యతగా దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు, క్షతగాత్రులు అవుతుంది ద్విచక్ర వాహనదారులేనని స్పష్టం చేశారు. తమ, కుటుంబ సంరక్షణ కోసం హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సదుపాయం, క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి ప్రాణాలు కాపాడే వారికి రహవీర్ ఆర్థిక సహాయంపై సమీక్ష చేశారు.అరైవ్.. అలైవ్ అమలు..జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ జిల్లాలో 10 రోజులపాటు అమలు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లాఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, క్విజ్, ఇతర పోటీలు విద్యార్థులకు, యువతకు నిర్వహిస్తామని వివరించారు. సిరిసిల్ల, వేములవాడలో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. బ్లాక్ స్పాట్స్, ఇతర రద్దీ స్థలాల్లో బారికేడింగ్ చేయిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బి నరసింహాచారి, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్వయ్య, ఆర్ అండ్ బి డీఈ శాంతయ్య, డీఈఓ వినోద్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, సిరిసిల్ల ఆర్టీసీ డీఎం ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు పోలీసుల అవగాహన సదస్సులు

**పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**
**ఎస్సై వీరభద్ర రావు**



వాస్తవం : మరిపెడ

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని ప్రజలందరూ ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకోవాలని సైబర్ నేరాలు రోడ్డు భద్రత మహిళలపై నేరాలకు పాల్పడ కూడదని మరిపెడ మండలంలోని పోలీసులు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మరిపెడ మండల పరిధిలోని గాలి వారి గూడెం, బురహన్పురం, ఆనేపురం, తానంచర్ల,మరిపెడ, వాల్య తండా చౌల తండా కోటియా తండా, మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండెపుడిలో గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాస బాబు,కానిస్టేబుల్ సతీష్, పాల్గొన్నారు. సెంటర్లో కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి పండుగను ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## మొబైల్‌లో సిఎంపిఫ్ బ్యాలన్స్ చూసుకోవచ్చు



వాస్తవం : రామగిరి

మొబైల్ లో సిఎంపిఫ్ బ్యాలన్స్ చూసుకోవచ్చునని కమిషనర్లు హరిపచౌరీ,డాక్టర్ గోవర్ధన్ అన్నారు.మంగళవారం జి.యం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా లోని ఓ.సి-1 ఉపరితల గనిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు వాహనాల డ్రైవర్ల కు వారి సిఎంపిఫ్ బ్యాలన్స్ వివరాలను సి- కేర్స్ వెబ్ సైట్ ద్వారా వారి బాలన్స్ వివరాలు వారివారి మొబైల్ ఫోన్ లో చూపించడం జరిగింది.అలాగే వారి బ్యాలన్స్ ఎలా చూసుకోవచ్చునో అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోనే మొట్ట మొదటిసారిగా రామగుండం-3 ఏరియాలో కాంట్రాక్టు డ్రైవర్ల కోసం చేసిన ప్రయత్నం ఫలించినదని అందుకు సహకరించిన అధికారులకు,ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.ఇదే విధంగా అన్ని ఏరియాల్లో చేయడం జరుగుతుందిదని తెలిపారు. బ్యాలన్స్ చూసుకోవడాని ఇక ముందు పాస్ బుక్ చిట్టీ అవసరం లేకుండా ఎప్పుడైనా వారి వారి బ్యాలన్స్ అమౌంట్ ఫోన్ లో చూసుకోవచ్చని అన్నారు.కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్,పర్సనల్ విభాగపతి సుదర్శనం,డివై పియం సునీల్ ప్రసాద్,ఫైనాన్స్ విభాగం అధికారి భరత్,సిబ్బంది అనిత,కుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట



**విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్**

వాస్తవం : రామగుండం రూరల్

అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ అధికారి శంకర్ మాట్లాడుతూ ఆదేశాల మేరకు ప్రతి ఊరిలో ని గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యల మీద, విద్యుత్ ద్వారా హాని కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వివరిస్తూ మీ గ్రామంలో ఇప్పుడు మాకు వివరించినటువంటి మీ సమస్యలు, మిగతాఎలాంటి సమస్యలు ఉన్న మేము తక్షణమే మీ సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలుపటం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ తెలిపారు. అనంతరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఆశ శంకర్ ను గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఉషా, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి అంకం రవి, సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవి కుమార్ నాయక్, పంచాయతీ కార్యదర్శి అంకం రవి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ శంకర్, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్ లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రాష్ట్ర కోశాధికారిగా భాస్కర్ దేశ్



వాస్తవం : దౌల్తాబాద్
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కోశాధికారిగా సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి భాస్కర్ దేశ్ ఎన్నికయ్యారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ దేశ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన తపస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువతకు మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం కోసం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. యువకులు ఆటల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్‌కు బీజేపీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టోర్నమెంట్ విజేతకు సర్పంచ్ మేడిశెట్టి పద్మ బాలయ్య రూ.10,116 నగదు బహుమతిని, ఉప సర్పంచ్ కొట్టే శ్రీకాంత్ రూ.5,016 నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా పొన్నాల తిరుపతి రెడ్డి బ్యాట్స్‌ను, పీర్ బాబా పరశురాములు గౌడ్ కప్స్‌ను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవి, గుర్రాల రాజిరెడ్డి, మల్లారపు మహేష్, పొన్నాల సాయి తదితర నాయకులు, యువకులు పాల్గొన్నారు.


## మైనారిటీలకు నిధులు మంజూరు పట్ల హర్షం



వాస్తవం : మంథని
మంథని పట్టణంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడం పట్ల జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు మోహ్మద్ సర్దార్ ఖన్,ఉపాధ్యక్షులు యండి వసీయోద్దీన్(షాహిద్),కార్యదర్శి మోహ్మద్ అఫ్జల్,ప్రచార కార్యదర్శి ఆలీం ఖాన్ లు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్ పల్లి ఈద్ మజీద్ పునర్నిర్మాణం కోసం రూ.30 లక్షలు,ఖబ్రస్తాన్ ప్రహరీగోడ నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచుల పోరం మండల ఉపాధ్యక్షుడుగా

### ముచ్చర్ల సర్పంచి బ్యాగరి యాదగిరి



వాస్తవం : హత్నూర
కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా మంగళ వారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, హత్నూర మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామ సర్పంచి బ్యాగరి యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన యాదగిరి మట్లాడుతూ తనను హత్నూర మండల సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన నియోజంవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి,అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ,మండలంలోని కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచులందరికీ పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పోరం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా అన్నారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు అలాగే అభివృద్ధి తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహాల కోసం ఎంపిక చేసిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ ఎంపిక ఎంతో ప్రజా పాలన పారదర్శకంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచులు, కె.వెంకటేష్ కాసాల,మన్నే పద్మ ఎల్లమ్మగూడెం,వారాల వీరేశం నాగారం,దారావత్ మధు దేవునిగుట్ట తండా,గుండ్ల స్వరూప తుర్కాల ఖానాపూర్, అంతరం పోఛాగౌడ్, రొయ్యపల్లి,బ్యాగరి శ్రీహరి గుండ్ల మాచునూర్,మమత చింతల్ చెరువు,శిరీష నాగుల్ దేవులపల్లి,స్వప్న వడ్డేపల్లి రాజు గోవింద్రాజ్ పల్లి తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన కారు ,తప్పిన ప్రమాదం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం ఓ ప్రమాదం తప్పింది. మండల కేంద్రానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కుమార్తె కారు డ్రైవింగ్ కొత్తగా నేర్చుకుంటూ రోడ్డుపై చెక్కర్లు కొడుతుండగా, వాహనం అదుపుతప్పింది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న హోటల్ కోకిల టీ స్టాల్ వైపు దూసుకెళ్లి ఎదురుగా ఉన్న టీ స్టాల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో టీ స్టాల్‌కు పాక్షికంగా నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తు ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అదే సమయంలో ఎదురుగా ఎవరైనా ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైవింగ్ నేర్చుకునే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ స్కూళ్లలోనే శిక్షణ తీసుకోవాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని వారు హెచ్చరిస్తున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వాస్తవం : జైపూర్
జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి.ఎం.ఆర్.ఎఫ్) కింద చెక్కుల సర్పంచ్ కామెర మనోహర్ అందజేశారు.మిట్టపల్లి గ్రామానికి చెందిన జునుగురి అజయ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సి.ఎం.ఆర్.ఎఫ్ సహాయ నిధి కింద రూ.55,000 మంజూరు కావడంతో బాధితులకు సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనోహర్ మాట్లాడుతూ, మిట్టపల్లి గ్రామంలో ఇప్పటివరకు అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సి.ఎస్.ఆర్.ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు రూ.60 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవడం వల్ల భారీ ఖర్చులు ఎదురవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.గ్రామ ప్రజలు తనను సర్పంచ్‌గా ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి కష్టసుఖాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మనోహర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ

### జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్‌లలో ఉన్న వైద్య పరికరాలు,మందులు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం భూమా నాగేందర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాల్లో గాయపడిన శతఘాతులకు తక్షణ వైద్యం అందించి,విలువైన ప్రాణాలను కాపాడేలా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. సేవల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వర్తించాలని,ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీ ద్వారా 108 సేవల పనితీరును మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపల కుమారస్వామి, 108 సిబ్బంది పడదాం కుమార్,సురేష్,పూరెల్ల అఖిల్, షాగంటి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత

### నిందితులపై కేసు నమోదు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన ఆశ్నిపర్తి కృష్ణస్వామి కి చెందిన ఇంట్లో జోగాపూర్ గ్రామానికి చెందిన టేకుమట్ల ఎల్లయ్య వివిధ గ్రామాల్లో తక్కువ రేటుకు పిడిఎస్ రైస్ కొనుగోలు చేసి అధిక లాభాలకు అమ్ముటకు 15 క్వింటళ్ళ పిడిఎస్ రైస్ ను నిలువ చేసి ఉంచినాడనే నమ్మదగిన సమాచారం మేరకు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ మంగళవారం అట్టి ఇంట్లో సోదాలు నిర్వహించగా 15 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ లభించగా నిందితులని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడి లో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్, సిబ్బంది కాదాసు రవి, యం ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న పిడిఎస్ బియ్యం దొంగచాటుగా కొనుగోలు చేసి అమ్ముకుంటే కఠిన చర్యలు తప్పదని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ హెచ్చరించారు. ఈ వ్యవహారం ఉంటే తమకు సమాచారం అందించాలని, అందించిన వారిని గోప్యంగా వ్యవహరిస్తామని తెలిపారు.

# సురక్షిత ప్రయాణం మన చేతిలోనే ఉంది

### అరైవ్...అలైవ్‌ను
### ప్రారంభించిన చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు
### చందుర్తిలో రోడ్డు భద్రతపై ఎస్ఐ జిల్లెల్ల రమేష్



వాస్తవం : చందుర్తి

అరైవ్... అలైవ్ అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు తెలిపారు. రోడ్డు భద్రత పై చందుర్తి మండల కేంద్రంలో ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....రోడ్డు భద్రత ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగిసి, ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలనే సందేశాన్ని ఈ థీమ్ స్పష్టంగా తెలియజేస్తుందని,అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని,వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని, వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, అరైవ్ అలైవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని, అది ఒక జీవన విధానం. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగించవచ్చని, కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వాహనం నడిపి, తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమం లో చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్,ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేస్తేనే గ్రామ అభివృద్ధి



వాస్తవం : దౌల్తాబాద్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే గ్రామాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని సర్పంచ్ దుర్గేష్ అన్నారు. మంగళవారం తహసిల్దార్ చంద్రశేఖర రావు, ఎంపీడీవో సయ్యద్ గఫూర్ కాద్రిలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలులో అధికారుల సేవలు అమోఘమన్నారు. అధికారుల సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి పనులు వేగంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని

### జిల్లా వైద్య అధికారానికి వినతి పత్రం



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ప్రమోద్ కి వినతి పత్రం చేసిన జూలపల్లి గ్రామ సర్పంచ్ పాతకుల అనూష. ఈ సందర్భంగా సర్పంచి పాతకుల అనుష మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా 108 అంబులెన్స్ లేక, రోగులు క్షేత్రగ్రతలు ఇబ్బంది పడేవారు. ఆపద సమయంలో ప్రవేట్ వాహనాలను ఆచరించాల్సిన పరిస్థితులు నేలకొంది. జూలపల్లి మండలంలోని 13 గ్రామాల ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం పెద్దపల్లి,కరీంనగర్ ఆసుపత్రులకు వెళుటకు సుమారు 30 కిలోమీటర్లు వెళ్లవలసి వచ్చి వచ్చేదని రాత్రి పగలు ప్రజలు అంబులెన్స్ వాహనం లేక 13 గ్రామాలు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రమాదాలు జరిగినప్పుడు మరియు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జూలపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారికి కోరడం జరిగిందని అన్నారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిభార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు



కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110



జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో వృద్ధాప్య వికలాంగుల ఇబ్బందులు

**బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం కనీసం వీల్ చైర్స్ లాంటివి అన్న అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరుతున్న ప్రయాణికులు**

వాస్తవం : మంథని

తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రతి రోజు కొన్ని వేల మంది సామాన్య ప్రజానికం వారి అవసరాల రీత్యా బస్సు ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రచారం చేసే ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు కల్పించే సదుపాయాలు మాత్రం ఆచరణలో ఏమాత్రం లేవు.బస్టాండ్ లోపలికి వచ్చే చోట,బస్సు ఎక్కే ప్రయత్నంలో వృద్ధులు,వికలాంగులు జారి కిందపడే ప్రమాదకర పరిస్థితి ఉంది.ఇప్పటికే ఎంతో మంది ప్రయాణికులు జారి కింద పడ్డ గాయాల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి.మరి కొద్ది రోజుల్లో మేడారం జాతర ప్రారంభం కానుంది.ప్రతి రోజు కొన్ని లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఎంతో దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు.బస్టాండ్ లో దిగిన తర్వాత నడవలేని స్థితిలో ఉన్న ప్రయాణికుల కోసం ప్రైవేటు వాహనంలో వారి గమ్యస్థానాలకు చేరే క్రమంలో కనీస అవసరాలైన వీల్ చైర్స్ అలాంటివి కూడా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్ లోపలకు వచ్చే క్రమంలో వేగిరపాటుతో ఇప్పటికే ఎంతో మంది జారి కిందపడి కాళ్ళు,చేతులు విరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం మరి ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా ఆర్టీసీకి ఆక్యూపెన్సి,ప్రయాణికుల జీరో టిక్కెట్ల ద్వారా ప్రభుత్వం ఆదాయాన్ని కూడా పెంచేది. కానీ ఆర్టీసీ సిబ్బంది మాత్రం ప్రయాణికుల కనీస సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ చోద్యం చూస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.బస్సుల్లో మాత్రం సీనియర్ సిటిజన్స్ కు ముందు వరుసలో సీట్లు,సౌకర్యాలని బోర్డులపై రాతలు నియమాల వరకే పరిమితమవుతుంది.కానీ ఆచరణలో ఏమాత్రం సాధ్యం లేదు.కనీస అవసరాలు కూడా అందుబాటులో లేవు.బస్సు వెనుక నుండి ప్రయాణికులు దాటే క్రమంలో ఇదే బస్టాండ్ లో ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి.కదా ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఆర్టీసీ సిబ్బందా,డ్యూటీలో ఉన్న మీర ఎవరు బాధ్యత వహిస్తారని సెక్యూరిటీని విలేఖరి ప్రశ్నిస్తే నాకేం సంబంధమని నిర్లక్ష్యంగా దురుసుగా సమాధానం ఇస్తున్నాడు.కొన్ని రోజుల క్రితం ఇదే బస్టాండ్లో ఒక ప్రయాణికుడు ఆర్టీసీ వెనుక నిచ్చెన పై ఎక్కి బ్రిడ్జి దాకా పోయేవరకు కూడా సిబ్బంది గుర్తించని పరిస్థితి.ఆర్టీసీ పర్యవేక్షణ,భద్రత నిర్లక్ష్యంపై రోడ్డు వెంబడి వెళ్లే ప్రయాణికులు ఆశ్చర్యానికి గురైన పరిస్థితి.ఇప్పటికైనా ఆర్టీసీ మేనేజర్ అధికారుల్లో చలనం వచ్చి ఈ సమస్య పరిష్కారానికి మార్గం చూపాలని ప్రజలు భావిస్తున్నారు.



# చెడు వ్యసనాల విముక్తికి క్రీడలు దోహదం

వాస్తవం : చందుర్తి

యువత చెడు వ్యసనాల నుంచి విముక్తి పొందడంలో క్రీడలు అద్భుతంగా దోహదం చేస్తాయని మల్యాల ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో మంగళవారం గ్రామ క్రికెట్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మల్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలను స్పాన్సర్ ఈర్లపల్లి రాజుతో కలిసి గ్రామ సర్పంచ్ మందాల శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని గ్రామాల్లో నిర్వహించే క్రీడలు యువతను మంచి మార్గంలో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తాయని క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా, ఉల్లాసంగా ఉండి ఐక్యత బలపడుతుందని ఇలాంటి టోర్నమెంట్ స్నేహభావం లో క్రీడా స్ఫూర్తితో జరగాలని అన్నారు. అనంతరం టోర్నమెంట్ స్పాన్సర్ ఈర్లపల్లి రాజు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని టోర్నమెంట్ ద్వారా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ స్నేహము, ఐక్యత, ఆరోగ్యకరమైన వాతావరణం పోటీ భావనను మరింత బలపరచడం ముఖ్య ఉద్దేశమని గెలుపు, ఓటములు క్రీడల్లో సహజమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపర్తి నరేష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి మాందాల అబ్రహం వార్డు సభ్యులు తూం గణేష్, పాటి సుధాకర్, లక్కె సుదర్శన్, టీ షర్ట్ స్పాన్సర్స్ చెన్నమనేని మదన్ రావు, గుర్రం శ్రీనివాస్, కొడగంటి గంగాధర్, రహీం, పోతరాజు మధు, నీలి మధుపాల్, నేదురి అభిలాష్, అజ్జు ఆర్గనైజర్లు, క్రీడాకారులు, యువత గ్రామస్తులు పాల్గొన్నారు.



# రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించండి

**నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు విజ్ఞప్తి**



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామాభివృద్ధికి సహకరించని నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించారు.రామగిరి ఖిల్లాలోని మేడిపల్లి శివారులో 200 ఎకరాల భూములు తీసుకుంటున్నారు.మా గ్రామాభివృద్ధికి సహకరించలని కోరారు.ఇండస్ట్రియల్ పార్కు కొరకు భూములను తీసుకుంటున్నారు.ఈ క్రమంలో మా గ్రామం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించగలరనీ కోరారు.రామగిరి ఖిల్లా రహదారి అయిన రత్నాపూర్-మన్నాల వాడ వరకు సిమెంట్ రోడ్డు,డ్రైనేజీ నిర్మించాలి. రత్నాపూర్ లోని సంజీవనగర్ ఆర్అండ్ బీ రోడ్డు నుంచి వాగుకట్ట మీద నుంచి తులభూమయ్య పొలం మీదుగా రామగిరి ఖిల్లాకు వెళ్లే రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు,డ్రైనేజీ నిర్మించాలి.రత్నాపూర్ గ్రామంలోని కెక్కర్ల శివ ఇంటి ముందు నుండి (పల్లె వాడ) గూడ్ల రమేష్ ఇంటి వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి.రైతుల పొలాలకు వెళ్లే రహదారైన పల్లె మీద నుంచి శ్రీరాంసాగర్ కాలువ మీదుగా తెట్టెకుంట నుంచి ఆర్ఎస్ఐ ఆఫ్ డి/83 ప్రధాన కాలువ వరకు మట్టి రోడ్డు అధ్వాన్నంగా మారింది.దీనిని కంకర రోడ్డు లేదా తారు రోడ్డు వేయాలనీ కోరారు.రాంనగర్ లో వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న లైన్ అధ్వాన్నంగా మారింది. నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేయించగలరని కోరారు.

# యువత చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలి

వాస్తవం : హత్నూర

హత్నూర మండలం కాసాల గ్రామంలో విద్యార్థుల చదువుతోపాటు క్రీడలను గుర్తించాలని అందోల్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో కాసాల గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులకు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతోనే వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించామన్నారు. ఈ ఆటల్లో గెలుపొందిన వాళ్లందరికీ బహుమతులు చేసామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ఆడటం వల్ల శారీరక దృఢత్వాన్ని ,మానసికంగా ధైర్యాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లు మొదటి బహుమతి అచ్చిని వినీల్ కుమార్, రెండవ బహుమతి బాన్సువాడ వేదాంత్ గౌడ్ గెలుపొందారని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులకే కాకుండా అందరికీ క్రీడా స్ఫూర్తితో 50 మెడల్స్ జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆందోల్ కళ్యాణ్, కుమార్, కృష్ణ గౌడ్, వాలీబాల్ సీనియర్ ప్లేయర్స్ ఖయ్యూం, రమేష్, శ్రీకాంత్, అజయ్, గ్రామంలోని విద్యార్థులు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ



### సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ్

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ పారిశుధ్య కార్మికులకు తమ సొంత ఖర్చులతో మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ తెలిపారు.గ్రామ అభివృద్ధికి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,పాలకవర్గ సభ్యులతో కలిసి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కొమ్ము సురేష్,ఆరిఫ్ ఖాన్,నాయకులు నేతికుంట సత్యనారాయణ,కనిగిరి కృష్ణ,మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన ఎస్పీ



వాస్తవం : వేములవాడ

వేములవాడ రాజన్న అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ని మంగళవారం రాజస్థాన్ రాష్ట్రంలోని సికర్ జిల్లా ఎస్పీ సునావత్ ప్రవీణ్ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు సమర్పించారు.ఎస్పీ దంపతులు స్వామి వారి కి కోడెమొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎస్పీ దంపతులకు ఆశీర్వదించారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

నిభార్యయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

వాస్తవం డెయిలీ.కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## కుర్ర సహస్ర జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### జ్ఞాపకార్థమైన క్రీడా పోటీలు ఆటగా కాదు సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తాయి



వాస్తవం : రామగిరి

కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్ర కొమరమ్మ కుమారుడు రమేష్, లావణ్య గార్ల కుమార్తె కుమారి సహస్ర జ్ఞాపకార్థంగా రాణి రుద్రమ దేవి స్టేడియంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకల యువత కోసం ఘనంగా నిర్వహించారు.ఆర్గనైజర్లుగా రేవల్లి మహేష్,సార్ల రమేష్,కుర్ర కుమార్ వ్యవహరించారు.పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజి జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి,పన్నూరు సర్పంచ్ చిందం మహేష్,లద్నపూర్ పూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి కుమారి సహస్ర చిత్రపటానికి నివాళులర్పించి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజయం సాధించిన మొదటి జట్టు కల్వచర్ల టీమ్ కి రూ.15,000 నగదు,రెండో జట్టు జమ్మికుంట టీమ్ కి రూ.10,000 నగదు బహుమతితో పాటు మమెంటోలు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఈ రోజుల్లో కొన్నిచోట్ల ఆడబిడ్డ పుట్టిందనే కారణంతోనే అమానుష ఘటనలు చోటు చేసుకుంటున్న దుర్మార్గమైన పరిస్థితులు మన కళ్ల ముందే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అలాంటి కాలంలో తన కుమార్తె సహస్ర జ్ఞాపకార్థంగా తండ్రి రమేష్ ఈ విధంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సమాజానికి ఒక గొప్ప సందేశమని తెలిపారు.ఆడపిల్లపై గౌరవం,ప్రేమ,బాధ్యతను చాటేలా ఈ కార్యక్రమం నిలిచిందని,కుమారి సహస్ర జ్ఞాపకాన్ని క్రీడల ద్వారా చిరస్థాయిగా నిలిపిన రమేష్‌ను పలువురు అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆడబిడ్డ విలువను చాటుతాయని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నిర్మూలన సమిష్టిగా కృషి చేద్దాం

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన ప్రమాదంలో తక్షణ ప్రథమ చికిత్స ముఖ్యం టీచర్స్ ప్రీమియం లీగ్‌లో బహుమతులు ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రమాద నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని, రోడ్డు ప్రమాదాల్లో తక్షణ ప్రథమ చికిత్స ముఖ్యమని, రోడ్డు భద్రతపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్...అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో క్రీడాకారులకు,యువతకు,ఉపాధ్యాయులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.అరైవ్..అలైవ్ అవగాహన పోస్టర్ ఆవిష్కరించి,యువత , క్రీడాకారులు, ప్రజలు,ఉపాధ్యాయులతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి యువతకు, క్రీడాకారులకు, ప్రజలకు వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను బాధ్యతగా పాటిస్తే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.రోడ్డుపై పోలీసులు ఉన్నా లేకపోయినా వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడింగ్ వంటివి తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తాయని వివరించారు.ప్రస్తుత రోజుల్లో ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుందని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని,రోడ్ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తులకి గుడ్ సమ్మరిటన్ అవార్డ్స్, రివార్డ్స్ అందించడం జరుగుతుందన్నారు.మంకు రాజయ్య సార్ స్మారకార్థం ఏర్పాటు చేసిన టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్-5.లో మొదటి బహుమతి కోనరావుపేట కింగ్స్,రెండవ బహుమతి సిరిసిల్ల సన్ రైజర్స్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బోయిని సంతోష్ లకు షీల్డ్ కప్ లను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ కె కృష్ణ, ఆర్ ఐ సురేష్, ఎస్ ఐ లు శ్రీకాంత్, దిలీప్, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజా బాట కార్యక్రమం

వాస్తవం : రామగిరి

మంగళవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పాల్గొన్నారు.కల్వచర్ల గ్రామంలో నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ డి.ఇ ప్రభాకర్,ఏ. డి.ఇ వెంకటనారాయణ,ఏ.ఇ మహేందర్ రెడ్డి,ఎస్. ఎల్.ఐ శ్రీనివాస్,ఎల్.ఐ భూమయ్య, ఎల్.ఎం శ్రీనివాస్,ఏ.ఎల్.ఎం రాజ్ కుమార్,హెల్పర్ లక్ష్మణ్




కల్వచర్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట అనే కార్యక్రమం చేశారు.ఈకార్యక్రమంలో కల్వచర్ల పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా నిర్వహిద్దాం

## బాల కార్మికులను నిర్మూలిద్దాం
## జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య



వాస్తవం : సిరిసిల్ల

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేద్దామని, బాల కార్మికులను నిర్మూలిద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య వెల్లడించారు.మైనర్ లతో కూలి పని చేస్తున్న ముగ్గురు యజమానులపై కేసు నమోదు చేసినట్లు ప్రకటించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యలయంలో అపరేషన్ స్మైల్ టీమ్, వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమలు,హెూటల్స్, వ్యాపార సముదాయాలు,గోదాములు,మెకానిక్ షాపులు,హెూటల్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా నిర్వహించాలని అదనపు ఎస్పీ చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ...బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,గడిచిన 13 రోజులలో ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 28 మంది పిల్లలని గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని,18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 3 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, చైల్డ్ వెల్ఫేర్ చైర్పర్సన్ అంజయ్య,ఎస్ఐ లు ఎల్లగౌడ్,లకుపతి,మెడికల్ అండ్ హెల్త్ నుండి నయుమ్ జహార్,ఏ ఏఎస్ఐ ప్రమీల,మహిళా కానిస్టేబుల్స్ శ్రీలత, ప్రియాంక, కానిస్టేబుల్స్ గంగరాజం, శ్రీనివాస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్య సాయి ప్రేమ వాహిని రథ యాత్ర

వాస్తవం : రామగిరి

భగవాన్ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖిల భారతదేశం వ్యాప్తంగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి ప్రేమ వాహిని రథయాత్ర తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలలో ప్రారంభమై సోమవారం రాత్రి పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్లకు చేరుకొని మంగళవారం ఉదయం భక్తుల సందర్శనార్థం కల్వచర్ల,సెంటనరికాలనీ పురవీధుల గుండా ప్రయాణించగా భక్తులు మంగళహారతి,పూలు, పూలమాలతో స్వాగతించి,టెంకాయలు,పండ్లు ప్రసాదాలు సమర్పించి సత్యసాయి బాబా ఆశీస్సులు పొందారు. 8వ కాలనీ శ్రీ సత్య సాయి సేవా సంస్థ సమితి కన్వీనర్ నూక రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి అడ్రియాలా ప్రాజెక్ట్స్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర్ రావు దంపతులు మొదటి టెంకాయ కొట్టి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల జిల్లా కార్యవర్గం,సభ్యులు,సమితి కన్వీనర్లు,భజన మండలి,భక్తులు,పెద్దలు,మహిళలు కోలాటంతో, పిల్లలు స్వామివారి సందేశాల ప్లే కార్డుల ప్రదర్శనలు,బాజా భజంత్రీలతో పాల్గొని బయలుదేరగా,నిర్వాహకులు స్వామి వారి పటాలు,పుస్తకములు,విభూది,పులిహెూరలను భక్తులకు ప్రసాదంగా అందించారు.



# ట్రాఫిక్ నియమాలపై ముస్త్యాల గ్రామంలో అవగాహన సదస్సు...!

## గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు

వాస్తవం : గోదావరిఖని

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ - అలైమ కార్యక్రమం లో భాగంగా భవిష్యత్తు లో రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు ఆదేశాల మేరకు టూ టౌన్ కానిస్టేబుల్ పూర్ణ చందర్, ప్రదీప్ రెడ్డి, రహదారి భద్రత, న్యాయ పరమైన అంశాలు, ట్రాఫిక్ నియమాలపై సదస్సు, నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కానిస్టేబుల్(జీూా) మాట్లాడుతూ ఎక్కువ మంది యువకులు యుద్దాల సమయంలో కన్నా నిత్యం మైనర్, ర్యాష్, త్రిబుల్ రైడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువ మంది మరణించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో .ట్రాఫిక్ నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలపై గ్రామస్తులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ముత్యాల గ్రామ ప్రజలు మరియు యువకులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల బారిన పడకండి



## సీఐ.హెచ్. ప్రభాకర్

వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ అధికారులచే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సైబర్ సెల్ ఏర్పాటు చేసి, సైబర్ నేరాల గురించిన విషయాలను ప్రజలకు వివరిస్తూ చేస్తున్న కార్యక్రమం( సైబర్ నేరాల). అటువంటి కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం పశ్చిమ మండలం మధురా నగర్ పోలీస్ స్టేషన్ సిఐ హెచ్.ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం రహమత్ నగర్( డివిజన్) కూడలిలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సైబర్ అవగాహన, అటువంటి ఇబ్బందులు వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు సీఐ ప్రభాకర్.సైబర్ వారియర్ విజయ లక్ష్మి, మాట్లాడుతూ సైబర్ నేరాల గురించిన ఇబ్బందులు ఎదురైనప్పుడు 1930 కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి 1, పెట్రో కార్ 1, పిఎస్ ఎండి ఎన్ ఆర్‌తో కలిసి సైబర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ...మీ చరవాణిలో రకరకాల ఆన్లైన్ మోసాలు( మీకు బయటనుంచి పార్సల్ వచ్చిందని, పిన్ నెంబర్ చెప్పమని, ఓటిపి చెప్పమని, రకరకాలుగా) జరుగుతుంటాయని, అటువంటి సైబర్ నేరాల బారిన పడకండి అని స్థానిక ప్రజలతో అన్నారు.

# మంథనిలో రోడ్డు భద్రత పై అవగాహన





## మంథని ఎస్ఐ డేగ రమేష్

వాస్తవం : మంథని

అర్రైవ్... అలైవ్ అనే థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమని మంథని ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు. మంగళవారం మంథని మండల కేంద్రంలోని ఎస్ఐ డేగ రమేష్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ డేగ రమేష్ మాట్లాడుతూ....ప్రతి వ్యక్తి క్షేమంగా ఇంటికి చేరాలని,అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,హెల్మెట్ లేకుండా,సీట్‌బెల్ట్ ధరించకుండా,మొబైల్ ఫోన్ మాట్లడుతూ ఇట్టి కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటి నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించవలనని,వేగ పరిమితులను గమనిస్తూ,ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని,అర్రైవే అలైవ్ అనేది కేవలం నినాదం మాత్రమే కాదని,అది ఒక జీవన విధానం. మన చిన్న నిర్లక్ష్యం కుటుంబాలకు అపారమైన నష్టం కలిగిస్తియని మంథని ఎస్ఐ డేగ రమేష్ మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్త లోని వాహన దారులకు యువతకు అవగాహన కల్పించారు.

# ప్రతి కుక్క కాటుకూ భారీ జరిమానా

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక**

**శునక ప్రేమికులనూ బాధ్యుల్ని చేస్తామని వెల్లడి**

**అంతగా ప్రేమిస్తే వాటిని మీ ఇంట్లో పెట్టుకోండి**



**న్యూఢిల్లీ, జనవరి 13:** వీధి కుక్కల కేసులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. ఏబీసీ నిబంధనలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైన పక్షంలో ప్రభుత్వ అధికారులపై భారీ జరిమానాలు విధిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకూ, దాని వల్ల సంభవించే ప్రతి మరణానికి భారీ జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయస్థానం హెచ్చరించింది. కుక్క కుటు ప్రభావం జీవితాంతం ఉంటుందని, ఈ దాడులకు వీధి కుక్కల పోషకులను బాధ్యుల్ని చేయాలని కూడా కోర్టు పేర్కొంది. వీధి కుక్కల కేసుపై విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం కుక్క కాట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బాధ్యుల్ని చేస్తామని ప్రకటించింది. ఈ కేసు విచారణ సుదీర్ఘంగా కొన సాగుతున్నదని ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. 1950వ దశకం నుంచి పార్లమెంట్ పరిశీలనలో ఈ అంశం ఉన్నట్లు ప్రభుత్వమే చెబుతున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వం వల్ల ఈ సమస్య 1000 రెట్లు పెరిగిందని ధర్మాసనం తెలిపింది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని న్యాయస్థానం ఆక్షేపించింది. కుక్క కాటు వల్ల ప్రాణాలు కోల్పోయిన ప్రతి పురుషుడు, మహిళకు ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేసి భారీ నష్టపరిహారం విధిస్తామని ధర్మాసనం హెచ్చరించింది. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న జంతుప్రేమికులపై కూడా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మిమ్మల్ని కూడా బాధ్యుల్ని చేస్తాం. అంతగా ప్రేమిస్తే వాటిని మీ ఇంట్లో పెట్టుకోండి. వాటిని ఎందుకు బయట వదిలి ప్రజలను కరవడానికి, వెంటపడడానికి అనుమతిస్తున్నారు? కుక్క కాటు ప్రభావం జీవితాంతం వెంటాడుతుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. గత వారం మూడు సార్లు సుదీర్ఘ విచారణ తర్వాత మళ్లీ ఈ వారం ఈ వివాదాస్పద అంశం విచారణకు వచ్చింది. అన్ని వీధి కుక్కలను తరలించాలని తాము చెప్పడం లేదని, నిబంధనలను సక్రమంగా అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని గతవారం ధర్మాసనం స్పష్టం చేసింది. చట్ట నిబంధనలు సక్రమంగా అమలు జరిగేందుకు అనుమతించాలని మాత్రమే కోరుతున్నామని నేటి విచారణలో ఇరుపక్షాల న్యాయవాదులకు ధర్మాసనం స్పష్టం చేసింది.

**వీధి బాలలపై ఆ జాలి ఏదీ?**

విచారణ సందర్భంగా గుజరాత్ హైకోర్టులో కుక్కకాటుకు గురైన ఓ న్యాయవాది కేసును కోర్టు ప్రస్తావించింది. గుజరాత్‌లో ఓ న్యాయవాదిని కుక్క కరిచిన తర్వాత వీధి కుక్కలను పట్టుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది అక్కడకు వెళ్లారు. అయితే ఇదే శునక ప్రేమికులమని చెప్పుకునే న్యాయవాదులే మున్సిపల్ సిబ్బందిని తరిమికొట్టారని ధర్మాసనం తెలిపింది. జంతు సంరక్షణశాలలు, జంతు హక్కుల రక్షణ సంఘాలు, జంతు ప్రేమికుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ వీధి కుక్కలకు శాశ్వత ఆశ్రయం కల్పించేందుకు అవసరమైన నిధులు మున్సిపల్ అధికారుల వద్ద లేవని తెలిపారు. అన్ని జీవులను దయతో, ప్రేమతో చూడాలని, వీధి కుక్కలను తొలగించినంత మాత్రాన ఈ బెడద శాశ్వతంగా తీరిపోదని వారు చెప్పారు. వీధి కుక్కలను దత్తత తీసుకునే వారికి రాయితీలు కల్పిస్తూ ఓ జాతీయ విధానాన్ని రూపొందించాలని ఓ న్యాయవాది సూచించారు. దీనిపై జస్టిస్ సందీప్ మెహతా మండిపడుతూ వీధిబాలలను దత్తత తీసుకునే విషయంలో ఎందుకు ఆ జాలి, కరుణ రావడం లేదని ప్రశ్నించారు. కేసు విచారణ జనవరి 20కి వాయిదాపడింది.

# కవితకు నో ఎంట్రీ

**కాంగ్రెస్‌లోకి కవిత ఎంట్రీపై పీసీసీ చీఫ్ క్లారిటీ**

**బీఆర్ఎస్ పార్టీకి గతం తప్పు.. భవిష్యత్తు లేదు**

**కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు**

**ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ**

**సర్వేల ఆధారంగా టికెట్లు**

**గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తాం**



**హైదరాబాద్, జనవరి 13:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్పు.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నార్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చి చెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరపున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీసీసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చి చెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు.




# మహారాష్ట్రలో మేకల బ్యాంక్!

**నగదుకు బదులు రుణంగా మేక అందజేత**

**ముంబై:** మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఒక బ్యాంక్ వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. ఆ బ్యాంక్‌కు రుణం కోసం వెళ్తే నగదుకు బదులుగా ఒక మేకను రుణంగా ఇస్తారు. ఈ గోట్ బ్యాంక్ ఇప్పటివరకు ఇలా 300 మందికి మేకలను రుణంగా ఇచ్చి వారికి ఉపాధి కల్పించింది. ఇందులో వితంతువులు, భూమిలేని మహిళలు ఎక్కువగా ఉన్నారు. ఈ రుణంతో వారు స్వయం ఉపాధి పొందుతున్నారు. జల్గావ్ లోని ఒక ఫౌండేషన్ నడుపుతున్న ఈ బ్యాంక్ దగ్గరకు రుణం కోసం వెళ్లే మహిళలకు తొలుత వాటిని ఎలా పెంచాలో శిక్షణ ఇస్తారు. తర్వాత వారికి ఒక మేకను రుణంగా ఇస్తారు. అయితే ఇక్కడ బ్యాంక్ రుణం ఎలా తీరుస్తారు అన్న సందేహం వస్తుంది ఎవరికైనా, మేకను రుణంగా తీసుకున్నారు కాబట్టి వారు తిరిగి మేకనే రుణ బకాయిగా బ్యాంక్‌కు చెల్లించాలి. అది ఎలాగంటే రుణం తీసుకున్న మహిళ తన మేకకు పుట్టిన మేక పిల్లను బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలి. ఇలా 40 నెలల రుణ ఒప్పంద కాలంలో ఆ మహిళ నాలుగు ఆరోగ్యకరమైన మేక పిల్లలను బ్యాంక్‌కు ఇస్తుంది. అలా ఇచ్చిన మేక పిల్లలు పెద్దవైన తర్వాత బ్యాంక్ వారు దానిని ఇంకొకరికి రుణంగా ఇస్తారు. ఈ పథకం కారణంగా ప్రతి మహిళ ఏడాదికి రూ.30 వేలు సంపాదిస్తున్నట్టు స్థానికులు తెలిపారు.